


పాస్టరు టోనీ అలామో | అలామో క్రిస్టియన్ నేషన్ | సంచిక 21200

# సొదొమ-గొమొఱ్ఱా

## టోని అలామో



ఇశ్రాయేలులోని యెరికో వద్ద సొదొమ-గొమొఱ్ఱా అనే ప్రదేశం ఉంది.[1] మీరు దానిని చూసినట్లయితే, దేవుడు తీర్పునిచ్చే దేవుడని మీకు నిస్సందేహంగా తెలుస్తుంది.[2] మీరు అక్కడ దొరికే పసుపురంగు గంధకం రాళ్ళను తీసుకుని, వాటిని వెలిగించినపుడు అవి జుమ్మనే శబ్దంతో ఒక్కసారిగా మండిపోతాయి. అది మీరు చూసే వాటిలోకెల్లా అత్యంత భీతిగొలిపే దృశ్యం. ఆ పర్వతాలు.. దేవుడు ఆ పర్వతాల శిఖరాలను తన చేతితో కత్తిరించి, ఆ తర్వాత తన అతి పెద్ద పిడికిలితో ఆ పర్వతాలను నలుగగొట్టి, ఒక రాళ్ళదిబ్బగా కుదించివేసి, లోపల ఉప్పు, గంధకము, అగ్నిలో కప్పిపెట్టినట్టు కనిపిస్తాయి. ఒక పసుపు రంగు గంధకపు ముక్క (గంధకశిల) ను జ్ఞాపికగా ఇంటికి తీసుకెళ్ళండి. అదనంగా మరొక ముక్కను కూడా మీతో పాటు తీసుకెళ్ళండి. "స్వలింగ వివాహము సరియైనదేమో చూడటానికి మనం ఓటు వేద్దాము" అని జనం అన్నప్పుడు ఈ అదనపు గంధకపు ముక్కను ఓటర్ల బాలెట్ పెట్టెలో వేయండి. అందరు అంటున్నట్లుగా దేవుని వాక్యం సత్యము కాదని ఎప్పుడూ అనకండి! దేవుని వాక్కు(బైబిల్) లేకుండా తప్పు, ఒప్పు, మంచి లేదా చెడు మనం తెలుసుకోలేము![3]

హోలీల్యాండ్(ఇశ్రాయేలు) లోని ఇతర ఏ ప్రాంతంతో పోల్చి చూసినా ఈ ప్రాంతమంతా చాలా వేడిగా ఉంటుంది. ఇది ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఏమాత్రం జీవం లేని ప్రాంతం కూడా. దీనికి దగ్గరలో పెద్ద ఉప్పు పర్వతాలు ఉన్నాయి.[4] యోర్దాను నది ఎంతగా ప్రవహించి, తన స్వచ్ఛమైన నీరును మృతసముద్రంలోకి ధారపోసినా లాభంలేదు. మృతసముద్రం నీరు అత్యంత ఉప్పగా ఉంటుంది. అక్కడ జీవరాశి మనుగడ అసాధ్యం, ఈ నీటిలో చేపలు జీవించలేవు. పర్వతాలు కూలిపోవటం వలన ఈ ప్రాంతమంతా నిర్జీవంగా మారిపోయింది మరియు. విడిది వద్ద నేలలో ఒక పెద్ద అగ్నిపర్వత బిలం ఉంది. ఆ ప్రాంతాన్ని ఎన్గెదీ అని పిలుస్తారు. అనగా "గొర్రె కన్ను" అని అర్థం. అక్కడ మూడు పెద్ద విడిది గృహాలు, పది చిన్న విడిది గృహాలు ఉన్నాయి. అన్నిటిలోనూ ఈత కొలనులు ఉన్నాయి. ఎన్గెదీ నుండి బెయేర్షెబా కు వెళ్ళే వెనుక దారి వద్ద పెద్ద అగ్నిపర్వతబిలం, నాశనానికి గురైన ప్రాంతం అక్కడ కనిపిస్తుంది. అగ్ని పర్వత బిలం పైన అంచున నిల్చొని చూస్తే.. విధ్వంసమైన ప్రాంతాన్ని, సొదొమ-గొమొఱ్ఱా కూలిన పర్వతప్రాంతాన్ని స్పష్టంగా చూడవచ్చు. ఆ అగ్ని పర్వత బిలం వెనుక మేఘాలు, పొగమంచు ఆవరించివున్న పర్వతాలు ఉన్నాయి. ఆ నిశబ్దం, ఆ నిర్జీవం కలవరపెడతాయి. అగ్నిపర్వత బిలం యొక్క అడుగుభాగాన్ని చూడటం దాదాపు అసాధ్యం. అది చాలా వెడల్పయినది కూడా.

సొదొమ, గొమొఱ్ఱాలను నాశనం చేసి వాటిని పూడ్చివేయటానికి కారణమైన బ్రహ్మాండమైన అగ్ని పర్వత బిలాలు (భూమికి రంధ్రాలు పడినట్లు కనిపించేంత పెద్ద బిలాలు) భూమి మీద ఎన్ని ఉన్నాయి? యెరికోను కూడా దానిలో కలుపుకోవాలి. ఎందుకంటే సొదొమ అనేది యెరికో ఉన్న ప్రదేశమునకు సమీపంలో ఉన్న మరొక పట్టణము మాత్రమే. యెరూషలేము నుండి యెరికోకు పర్వత మార్గంలో వెళుతున్నపుడు, విమానం కిందకి దిగుతున్నప్పుడు వినిపించే శబ్దాల వలె మీ చెవులు గింగురుమంటాయి. యెరికో సముద్ర మట్టానికి చాలా దిగువున ఉంది మరియు. మొత్తం భూమి మీదకెల్లా అత్యంత దిగువున ఉంది. ఎందుకంటే దేవుడు ఆ ప్రాంతాన్నంతా అణగగొట్టాడు. వారు చేసిన పాపాన్ని బట్టి దానిని భూమి మీద కెల్లా అత్యంత దిగువ ప్రాంతంగా అణగగొట్టాడు.[5]

యెరికోలో పట్టణ ప్రాంతం తప్పించి మిగిలినదంతా దాదాపు ఖాళీనే. ఆ భూమి శాపగ్రస్తం కాబట్టి అక్కడ జీవమే లేదు. అది మిమ్మల్ని విచారానికి గురిచేస్తుంది. అక్కడ కనిపించే ప్రదేశమంతా చాలా కఠినమైనది. ఆ నేలని అభివృద్ధి చేయాలని, దానికి ఏదో ఒక విధమైన జీవాన్ని, సంతోషాన్ని తిరిగి తెద్దామని జనం ఎన్నిసార్లు ప్రయత్నించినా ఉపయోగం లేదు. ఆ నేల వారిని తిప్పికొడుతుంది. అది బాగుపడదు. అక్కడ నాశనమైన వివిధ గుహలను, ఇండ్లను ప్రత్యక్షంగా చూడవచ్చు. అక్కడ నివశించే జనం చాలా కొద్దిమంది. వారిలో ఎక్కువ మంది గొర్రెల కాపరులు. వారి జీవన విధానం వారి నేల లాగా చాలా కఠినమైనది, క్రూరమైనది. వాళ్ళ ముఖాలు రాతి వలె అత్యంత కఠినంగా కనిపిస్తాయి.

దేవుడు ఆ ప్రాంతంలో కురిపించిన గంధకపు రాళ్ళను, గంధకశిలలను ప్రజలు ఇప్పటికీ ఏరుతుంటారు. వాటిని జ్ఞాపికగా తీసుకువెళ్ళి, అగ్గిపుల్లలతో ఆ గంధకపు రాళ్ళను వెలిగించటానికి ప్రయత్నిస్తారు. శవపేటికలు, సమాధుల కోసం.. సమాధి దొంగలు, పురావస్తు పరిశోధకులు, ఆ ప్రాంతాలకు తరచుగా వస్తూ ఉంటారు. దొంగలు రాత్రివేళలలో సమాధులను తవ్వి శవాలకోసం, జాడీలు, పాత్రలు, నగలు, సామాన్ల కోసం వెతుకుతారు. వాటిని పురావస్తు పరిశోధకులు కనుగొనకముందే తాము దొరికించుకుని అమ్ముకోవాలనేది వారి ఆశ. బండలు, గంధకశిలల(గంధకం) వల్ల నాశనమైన గుహలను, ఇళ్ళను కూడా వాళ్ళు తవ్వటానికి ప్రయత్నిస్తారు.

ఈ ప్రాంతంలో సంభవించిన వినాశన తీవ్రతను ఎవరన్నా చూసినట్లైతే.. ఆ ప్రాంతాన్ని దేవుడు నాశనం చేశాడని, శిక్షించాడనే విషయంలో వారికి ఏరకమైన సందేహానికి తావుండదు. ఎందుకంటే, సొదొమ, దాని చుట్టూ ఉన్న గ్రామాలు తప్ప మిగిలిన ఇశ్రాయేలు

(తరువాయి 4వ పేజీలో)

1 ఆదికాండము 18:20–33, 19:1–29, ద్వితియోపదేశకాండము 29:23 2 ఆదికాండము 6, 7 అధ్యాయాలు, సంఖ్యాకాండము 11:1, ద్వితియోపదేశకాండము 4:24, 10:17, 32:4, 15–16, 19–26, 35:43, కీర్తనల గ్రంథము 2:1–5, 12, 7:11–12, 11:5–6, 21:8–9, యెషయా గ్రంథము 30:1–3, 30, 33, 66:15–16, 24 యిర్మియా గ్రంథము 7:20, 10:10, 21:11–14, విలాపవాక్యముల 4:11, నహూము 1:2–8, మత్తయి సువార్త 25:31–46, 2 కొరింథీయులకు 5:10–11, హెబ్రీయులకు 10:30–31, 2 పేతురు 2:4–9, యూదా 7, ప్రకటన గ్రంథము 14:9–11, 20:11–15 3 నిర్గమకాండము 20:1–7, ద్వితియోపదేశకాండము 5:1–21, యెహోషువా 1:8, కీర్తనల గ్రంథము 119:9, 104–105, 130, సామెతలు 6:23, మలాకీ 4:4, యోహాను సువార్త 5:24, 8:31–32, 12:48, 15:3, 2 తిమోతికి 3:15–17, యాకోబు 1:21–25, 2 పేతురు 1:19 4 ఆదికాండము 19:24–26, ద్వితియోపదేశకాండము 29:23, యెషయా గ్రంథము 13:19–22, యిర్మియా గ్రంథము 50:40, విలాపవాక్యముల 4:6, జెఫన్య 2:9 5 ఆదికాండము 13:13, 18:20–21, 19:1–13, 24–25, యెహెజ్కేలు 16:49–50, యూదా 7

# సొదొమ, గొమొఱ్ఱా ఉన్న ప్రదేశం

ఆదికాండము 19:27–28 ఈ విధంగా సెలవిస్తుంది, "తెల్లవారినప్పుడు అబ్రహాము లేచి తాను యెహోవా సన్నిధిని నిలిచిన చోటికి వచ్చి సొదొమ, గొమొఱ్ఱాల తట్టును ఆ మైదానపు ప్రదేశము యావత్తును చూడగా అదిగో ఆ ప్రదేశపు పొగ ఆవము పొగవలె లేచుచుండెను."

1980ల ఆరంభంలో పరిశుద్ధ గ్రంథములోని ప్రదేశాల పురావస్తు అన్వేషకుడు రాన్ వైయాట్ మృత సముద్ర తీరం వెంట వెళ్తున్నప్పుడు వింతగా కనిపించే కొన్ని "ఆకృతులను" గమనించాడు. అతడికవి పట్టణ ప్రాకారాలుగా, భవనాలుగా కనిపించాయి. అయితే అవి తెల్లరంగులో ఉన్నాయి. చాలా సంవత్సరాల వరకు అతడు తన సందేహాల గురించి ఏమీ పట్టించుకోలేదు. కానీ 1989లో ఈ తెల్లని రంగులో ఉన్న ఆకృతులు కేవలం భూసంబంధ ఆకృతులు కాదని అతడిని ఒప్పించగలిగేది దానిని రాన్ కనుగొన్నాడు.

### భూసంబంధ పొరల కన్నా అధికమైనది

అక్కడున్న తెల్లని పదార్థంలో మధ్యగా ఒక దారిని తొలిచివున్నట్లు రాన్ కనుగొన్నాడు. తాజాగా బయటపడిన ఈ పదార్థం అంతర్భాగంలో పొరలు పొరలుగా ఉన్నట్లు కనిపించింది. అవి ఏ విధంగా సుడులు తిరిగినట్లుగా ఉన్నాయంటే.. అవి భూసంబంధ పొరలు కాదని స్పష్టంగా కనిపిస్తోంది.

ఈ ప్రదేశాల ఆచూకీ కోసం రాన్, అతని భార్య మేరీ నెల్, పరిశుద్ధ గ్రంథంలో వెదుకగా కనానీయులకు సరిహద్దులుగా నాలుగు పట్టణాలు ఉన్నట్లు వాక్యంలో సూచనలను గుర్తించారు. "కనానీయుల సరిహద్దు సీదోను నుండి గెరారుకు వెళ్లు మార్గములో గాజా వరకును, సొదొమ, గొమొఱ్ఱా, అద్మా, సెబోయిములకు వెళ్లు మార్గములో లాషా వరకును ఉన్నది" (ఆదికాండము 10:19).

సొదొమ, గొమొఱ్ఱా, అద్మా, సెబోయిములు అన్నీ మృతసముద్రపు దక్షిణం చివరన ఒకే సాధారణ ప్రదేశంలో ఉంటే.. వాటిని ఒకొక్కటిని సరిహద్దు చిహ్నాలుగా రాయడం చాలా వింతగా ఉంటుంది. ఈ పట్టణాలను ఒకదానికి మరొకటి సరిహద్దు గుర్తులుగా పెట్టుకోవాలంటే.. అవి ఒకదానికి మరొకటి కొంత దూరదూరంగా ఉండటం హేతుబద్ధంగా ఉంటుంది.

నిజానికి, ఈ పట్టణాలకు సంబంధించి రాన్ కనుగొన్న ప్రాంతాలు 50 మైళ్లు అంతకన్నా ఎక్కువ దూరంలో చెల్లాచెదురుగా ఉన్నాయి. వాటిలో ఒకటి యెరికోకు ఉత్తరంగా ఉంది. సెబోయిము మృతసముద్రానికి ఉత్తరంగా ఉంటుందని సూచిస్తున్న పరిశుద్ధ గ్రంథంలోని వాక్యంతో ఇది చక్కగా ఏకీభవిస్తుంది.

"సౌలును అతని కుమారుడైన యోనాతానును తమ దగ్గర నున్న వారితో కూడా బెన్యామీనీయుల గిబియాలో ఉండిరి; ఫిలిష్తీయులు మిక్మషులో దిగియుండిరి. మరియు ఫిలిష్తీయుల పాళెములో నుండి దోపుడుగాండ్రు మూడు గుంపులుగా బయలుదేరి ఒక గుంపు షూయాలు దేశమున, ఒఫ్రాకు పోవు మార్గమున సంచరించెను. రెండవ గుంపు బేత్ హోరోనుకు పోవు మార్గమున సంచరించెను. మూడవ గుంపు అరణ్య సమీపమందుండు జెబోయిము లోయ సరిహద్దు మార్గమున సంచరించెను" (1 సమూయేలు గ్రంథము 13:16–18).

ఆ తర్వాత 1989లో, రాన్ మరియు మేరీ నెల్ వైయాట్, మసడాకు దిగువున ఉన్న ప్రాంతాన్ని సందర్శించి ఆ తెల్లని పదార్థపు నమూనాలను సేకరించారు. అవి వారి చేతుల్లో చూర్ణంలాగా మొహానికి రాసుకునే పౌడరులాగా విరిగిపోయాయి. అదే సమయంలో మేరీ నెల్ అక్కడ గడ్డకట్టిన బూడిదలో ఇమిడి ఉన్న గంధకశిల ముక్క ఒక దానిని కనుగొన్నారు. అయితే ఆ సమయంలో అది ఏమిటో అనేదానిపై నిర్ధారణకు రాలేదు.

1990 అక్టోబరులో, రాన్ వైయాట్ మరియు రిచర్డ్ రైవ్స్ ఆ ప్రాంతానికి తిరిగి వచ్చారు. మసడా దిగువున గల ప్రాంతాన్ని వారు పరీక్షించినపుడు.. అక్కడ అంతకు కొద్దిసేపటికి ముందే వర్షం కురిసినట్టు గుర్తించారు. వాళ్లు ఆ ప్రాంతమంతా తిరుగాడుతున్నపుడు కొంతదూరంలో ఒక తెరచివున్న గది లేదా గుహలాంటి




సొదొమ, గొమొఱ్ఱా ప్రాంతాల్లో గమనించిన భూమి యొక్క సుడులు తిరిగిన పొరలు



సొదొమ, గొమొఱ్ఱా ప్రాంతాల్లో రాన్ వైయాట్ కనుగొన్న బూడిద

దాన్ని రిచర్డ్ చూసాడు. వాళ్లు ఆ గుహ ప్రాంతాన్ని సమీపిస్తుండగా వారికి చాలా పెద్ద బూడిద ముక్క ఒకటి కనిపించింది. బహుశా అప్పుడే కురిసిన వర్షం కారణంగా అది ఎత్తైన ప్రదేశం నుండి కింద పడినట్లుగా ఉంది. దానిని చూడటానికి రాన్ ఆగాడు. ఆ విరిగిపడిన బూడిద ముక్కలో అసంఖ్యాకమైన పసుపు గుండ్లు ఉన్నాయి. వీటన్నిటి చుట్టూ ఎర్రని-నలుపు వలయపు పటలముంది. ఒకదాన్ని బయటకు లాగి చూసిన రాన్ అది గంధకమని గుర్తించాడు. ఇప్పుడు అందులో ఏం వెదకాలో అతడికి అర్థమయింది. మరింత దగ్గరగా పరీక్షించగా, ఆ బూడిద అవశేషాలన్నీ పొరలు కప్పిన గంధకపు గుండ్లని తేలింది.

ఈ గంధకశిలను కనుగొన్న తర్వాత.. ఇలాంటి గంధకశిల ఈ ఆకృతిలో ఇంకా ఎక్కడైనా దొరుకుతుందా అనే అంశంపై పురావస్తు పరిశోధకుడు వైయాట్ బృందం అధ్యయనం చేయటం మొదలు పెట్టింది. రాన్, మేరి నెల్ వైయాట్ లు రిచర్డ్ రైవ్స్ తో కలిసి వాషింగ్టన్ డి.సి.లో ఉన్న స్మిత్ సోనియన్ ఇన్‌స్టిట్యూట్‌కి వెళ్లారు.



అవశేషాలలో చిక్కుకుని ఉన్న గంధకశిల యొక్క ఛాయాచిత్రాలు

అక్కడ ఉన్న వివిధ రకాల గంధక రూపాలను పరీక్షించారు. కానీ వాటిలో గుండ్ల ఆకృతిలో ఉన్నవి ఏవీ లేవు. దానితో పాటు చుట్టూ పొరలున్నవి కూడా ఏవీ లేవు. ప్రదర్శనలో ఉన్న వాటినే కాకుండా ఇతర నమూనాలను కూడా పరీక్షించటానికి అనుమతిని అడుగగా.. స్మిత్ సోనియన్ వాళ్లు అంగీకరించారు. ప్రపంచం నలుమూలల నుండి సేకరించిన ఈ గంధకపు నమూనాలు ఏభై పైగా ఉన్నాయి. ఇవేవీ.. "పల్లపు పట్టణాల"(సొదొమ, గొమొఱ్ఱా మరియు చుట్టుపక్కల పట్టణాల) సమీపంలో దొరికిన గంధకశిల గంధకముకు గల లక్షణాలను కలిగియుండలేదు.

మృతసముద్రం వద్ద గంధకశిలని కనుగొన్న మొదటి వ్యక్తి రాన్ వైయాట్ కాదు. 1924లో సొదొమ, గొమొఱ్ఱా పట్టణాలను వెతకటానికి వెళ్లిన విలియం ఆల్ బ్రైట్, మెల్విన్ కైల్ లు కూడా మృతసముద్రానికి దక్షిణాన ఈ గంధకశిల ముక్కలను కనుగొన్నారు.

"... గంధకశిల కురిపింపబడిన ప్రాంతంలో గంధకశిల కనిపిస్తుంది. అవును, అది కనిపించింది. మాకు మేలిమి గంధకము దొరికింది. నా బొటన వేలు చివరి భాగమంత పెద్ద ముక్కలను మేము సేకరించాము. సముద్రపు పడమర వైపు ఉన్న పర్వతపు గరువుమన్నుతో అది కలిసిపోయి ఉంది. ఇప్పుడది సముద్ర తీరం వెంట చెల్లాచెదరై కనిపిస్తుంది. ఈ గంధకపు పొర కలిగివున్న గనిమ నుండి నాలుగైదు మైళ్ల దూరంలో తూర్పు వైపున కూడా కనిపిస్తుంది. ఇది ఎలాగో ఈ పల్లపు ప్రాంతమంతటా సుదూరంగా, విస్తారంగా వెదజల్లబడివుంది." (డా. మెల్విన్ కైల్ రాసిన 'ఎక్స్‌ప్లొరేషన్స్ ఎట్ సొదొమ', 1928, పేజి 52-53).

ఈ బూడిద నిల్వలను గమనించటంలో మెల్విన్ కైల్ కూడా మొదటివాడు కాదు. యోసీఫసు తన 'వార్స్ ఆఫ్ ద జ్యూస్', పుస్తకం IV, అధ్యాయం VIII లో ఈ పట్టణాలకు సంబంధించిన మరొక చరిత్ర నమోదయి ఉంది:

"**ఈ దేశం నాడు ఎంత దయనీయంగా దహింపబడిపోయిందంటే..** దాని వద్దకు రావటానికి ఎవరూ ఇష్టపడరు; ... **ఇప్పుడది మొత్తం దహింపబడిపోయినప్పటికీ..** అది ఒకప్పుడు అత్యంత సంతోషంగా ఉన్న భూమి. అది అందించే ఫలములు, అక్కడి పట్టణముల సంపదను బట్టి పూర్వము ఇది చాలా సుఖసంతోషాలతో నిండిన భూమి. కానీ.. దానిలో జీవించిన వారి పాపమును బట్టి.. మెరుపులు చేత అది దహింపబడినది. దానికి పర్యవసానంగా **ఆ దైవికమైన అగ్ని యొక్క అవశేషాలు ఇంకా ఉన్నాయి; ఆ ఐదు పట్టణాల ఆనవాళ్లను (లేదా నీడలను) ఇప్పటికీ చూడాల్సలి ఉంది (ఇప్పటికీ కనిపించలేదు)...**"

బూడిదైన ఈ ప్రదేశాలలో కనిపించే దానిని యోసీఫసు వర్ణన సంపూర్ణంగా వర్ణిస్తుంది:

"**... అది ఇప్పుడు మొత్తం దహింపబడిపోయి ఉంది.**"

సొదొమ, గొమొఱ్ఱాలు మరియు "పల్లపు ప్రాంతం మొత్తం" నాశనపు వృత్తాంతం ఏదో ఒక జానపద గాథ కాదు. అది ఒక చారిత్రక సంఘటన. పరిశుద్ధ గ్రంథములో ఎలా వర్ణించబడిందో అక్కడ అది సరిగ్గా అలాగే జరిగింది.

http://www.wyattmuseum.com/cities-of-the-plain.htm

# సొదొమ-గొమొఱ్ఱా

(1వ పేజీ నుండి)

ప్రాంతమంతా పచ్చగా, వర్ధిల్లుతూ ఉంటుంది. దేవుడు త్వరలో ఈ భూమి మీద, ఈ ప్రపంచం మొత్తంపై తన విధ్వంసాన్ని తిరిగి అమలు చేస్తాడు.[6]

అమెరికాలో, రిక్టర్ స్కేలు మీద 9.2 కన్నా తీవ్రమైన భూకంపాన్ని మేము ఎప్పుడూ చవిచూడలేదు. సొదొమ, గొమొఱ్ఱాల మీద దేవుని నాశనం తీవ్రతను నేటి రిక్టర్ స్కేలు మీద కొలిచి చూడగలిగినట్లయితే.. అది 25.0 లేదా అంతకన్నా అధికంగానే ఉండి ఉంటుంది. అదికూడా.. వారు పాటించిన స్వలింగ సంపర్కం, జారత్వం వంటి నీచమైన లైంగిక కార్యకలాపాలను బట్టి ఆ ప్రజలపై కఠినంగా కురిపించిన అగ్ని, గంధకశిలల వర్షాన్ని లెక్కలోకి తీసుకోకుండా కొలిస్తేనే అంత తీవ్రత ఉంటుంది.[7]

ప్రజలందరికీ, ముఖ్యంగా పురుష స్వలింగ సంపర్కము, స్త్రీ స్వలింగ సంపర్కము వంటివి ఆచరించే వికృత ప్రవర్తనగల వారికి ఈ ప్రాంతమంతా దేవుని సాక్ష్యము కావాలి. ఇదంతా గమనించిన తర్వాత, దేవుడు వేళాకోళమాడే వాడు కాదని తెలుస్తుంది. ఆయన తాను చెప్పినదానిని అక్షరాలా అమలు చేస్తాడని అర్థమవుతుంది.[8] ఇది అంతిమ కాలం. కాబట్టి దేవుడికి ఈ ప్రార్థన చేస్తున్నప్పుడు మీరు కూడా వేళాకోళంగా ఉండవద్దు.

**నా ప్రభువా నా దేవా, పాపియైన నా ఆత్మ మీద నీ కనికరముంచుము.[9] యేసుక్రీస్తు సజీవుడైన దేవుని కుమారుడని నేను నమ్ముచున్నాను.[10] ఆయన సిలువయందు చనిపోయి నా పూర్వపాపముల క్షమాపణ కొరకు తన ప్రశస్తమైన రక్తమును కార్చెనని నేను నమ్ముచున్నాను.[11] పరిశుద్ధాత్మ శక్తి ద్వారా దేవుడు యేసును మృతులలోనుండి లేపెనని నేను నమ్ముచున్నాను,[12] మరియు ఆయన ఇప్పుడు దేవుని కుడిపార్శ్వమున కూర్చొని నా పాపపు ఒప్పుకోలును నా ప్రార్థనను ఆలకిస్తున్నారని నేను నమ్ముచున్నాను.[13] ప్రభువైన యేసూ నేను నా హృదయ ద్వారమును తెరచి మిమ్మును ఆహ్వానిస్తున్నాను.[14] నా స్థానమైన కల్వరి సిలువలో మీరు కార్చిన ప్రశస్తమైన రక్తములో నా మురికి పాపములన్నిటిని కడిగివేయుము.[15] ప్రభువైన యేసూ మీరు నన్ను తృణీకరించరు; మీరు నా పాపములను క్షమించి నా ఆత్మను రక్షిస్తారు. ఏలయనగా మీ వాక్యమైన పరిశుద్ధ గ్రంథము ఇలాగ సెలవిస్తున్నదని నాకు తెలుసు.[16] మీరు నాతో సహ ఎవరినీ త్రోసివేయరని మీ వాక్యము చెప్తుంది.[17] కాబట్టి మీరు నా ప్రార్థన వినియున్నారని నాకు తెలుసు, మీరు నాకు జవాబు ఇచ్చారని నేను యెరుగుదును, నేను రక్షింపబడ్డానని యెరుగుదును.[18] ప్రభువైన యేసూ, నా ఆత్మను రక్షించినందుకు మీకు వందనములు. కనుక నేను ఇకను పాపము చేయక మీరు ఆజ్ఞాపించినట్లు నడుచుకుని మీకు నా కృతజ్ఞతలు చెల్లించుకొందును.[19]**

రక్షణ తరువాత, తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో నీటియందు పూర్తిగా మునుగుట ద్వారా బాప్తిస్మము పొందుమని యేసు చెప్పెను.[20] ఇంగ్లీష్ కింగ్ జేమ్స్ వెర్షన్ (K.J.V.) పరిశుద్ధ గ్రంథము మరియు తెలుగులో బైబిల్ సొసైటి ఆఫ్ ఇండియా ద్వారా ప్రచురించబడిన పరిశుద్ధ గ్రంథము శ్రద్ధగా చదివి, అది ఏం చెప్తుందో అలాగు చేయుము.[21]

నీ రక్షణ గురించి ఇతరులకు చెప్పవలెనని ప్రభువు కోరుచున్నారు. నీవుకూడ టోనీ అలామో పాస్టరుగారి సువార్త రచనలకు పంపిణీదారుడు కాగలవు. ఉచితముగా ఆయన రచనలు మీకు పంపించబడును. మరింత సమాచారము కొరకు ఫోన్ చెయ్యండి లేదా ఇమెయిల్ పంపండి. ఈ రచనలను మరెవరితోనైనా పంచుకొనండి.

యేసయ్య ఆజ్ఞాపించినట్లు లోకమంతా రక్షింపబడవలెనంటే, దేవుని దశమభాగములను, కానుకలను నీవు దోచుకొనవద్దు. “దేవుని నుండి మనుష్యుడు దొంగిలునా? అయినా మీరు నాయొద్ద దొంగిలితిరి. దేని విషయములో మేము నీయొద్ద దొంగిలితిమని మీరందురు? పదియవ భాగమును, ప్రతిష్ఠార్పణలను ఇయ్యక దొంగిలితిరి. మీరు శాపగ్రస్తులైయున్నారు: ఈ జనులందరు నాయొద్ద దొంగిలించుచున్నారు (సమస్త లోకము). నా మందిరములో (ఆత్మలు రక్షింపబడునట్లు) ఆహారముండునట్లు (ఆత్మసంబంధమైన ఆహారము) పదియవ భాగమంతయు (ఆ ‘దశమ భాగము’ అనగా మీ మొత్తము ఆదాయములో పదవ వంతు) మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీనిని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపువాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు. మీ పంటను తినివేయు పురుగులను (సాతాను) నేను గద్దించెదను, అవి మీ భూమిపంటను నాశనము చేయవు, మీ ద్రాక్షతోటలోని పళ్ళు ముందుగానే రాలబోవని రాల్పకయుండునని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు; అప్పుడు ఆనందకరమైన దేశములో మీరు నివసింతురు గనుక అన్యజనులందరు మిమ్మును ధన్యులందురని సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు” (మలాకీ 3:8-12).

---

**6** యెషయా గ్రంథము 13:3-13, 24:1-21, 34:1-10, యెహెజ్కేలు 22:25-31, 24:6-14, 38వ అధ్యాయం, యోవేలు 1:13-15, జెఫన్య 3:8, మలాకీ 4:1, మత్తయి సువార్త 24:3-7, 21-22, 29-34, లూకా సువార్త 17:24-30, 2 థెస్సలొనీకయులకు 1:7-10, 2 పేతురు 3:3-12, ప్రకటన గ్రంథము 6:15-17, 8:7-13, 9:1-19, 11:18, 16:1-11, 17-21, 19:11-21 **7** ఆదికాండము 19:4-13, లేవీయకాండము 18:20, 22, 20:13, ద్వితియోపదేశకాండము 22:5, 23:17-18, న్యాయాధిపతులు 19:22-28, 1 రాజులు 14:22-24, రోమీయులకు 1:18, 24-32, 1 కొరింథీయులకు 6:9-10, 18, 10:8, 2 కొరింథీయులకు 12:21, గలతీయులకు 5:19-21, ఎఫెసీయులకు 5:3-6, కొలొస్సయులకు 3:5-7, 1 థెస్సలొనీకయులకు 4:3, 1 తిమోతికి 1:9-10, హెబ్రీయులకు 13:4, యూదా 7, ప్రకటన గ్రంథము 2:21, 9:21, 22:15 **8** సంఖ్యాకాండము 23:19, 1 సమూయేలు గ్రంథము 15:29, కీర్తనల గ్రంథము 119:89, సామెతలు 19:21, ప్రసంగి 3:14, యెషయా గ్రంథము 14:24, 40:8, యిర్మీయా గ్రంథము 4:28, యెహెజ్కేలు 24:14, దానియేలు 4:35, మత్తయి సువార్త 5:17-18 **9** కీర్తనలు 51:5, రోమీయులకు 3:10-12, 23 **10** మత్తయి సువార్త 26:63-64, 27:54, లూకా సువార్త 1:30-33, యోహాను సువార్త 9:35-37, రోమీయులకు 1:3-4 **11** అపొస్తలుల కార్యములు 4:12, 20:28, రోమీయులకు 3:25, 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 5:9 **12** కీర్తనలు 16:9-10, మత్తయి సువార్త 28:5-7, మార్కు సువార్త 16:9, 12, 14, యోహాను సువార్త 2:19, 21, 10:17-18, 11:25, అపొస్తలుల కార్యములు 2:24, 3:15, రోమీయులకు 8:11, 1 కొరింథీయులకు 15:3-7 **13** లూకా సువార్త 22:69, అపొస్తలుల కార్యములు 2:25-36, హెబ్రీయులకు 10:12-13 **14** 1 కొరింథీయులకు 3:16, ప్రకటన గ్రంథము 3:20 **15** ఎఫెసీయులకు 2:13-22, హెబ్రీయులకు 9:22, 13:12, 20-21; 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 1:5, 7:14 **16** మత్తయి సువార్త 26:28, అపొస్తలుల కార్యములు 2:21, 4:12, ఎఫెసీయులకు 1:7, కొలస్సయులకు 1:14 **17** మత్తయి సువార్త 21:22, యోహాను సువార్త 6:35, 37-40, రోమీయులకు 10:13 **18** హెబ్రీయులకు 11:6 **19** యోహాను సువార్త 5:14, 8:11, రోమీయులకు 6:4, 1 కొరింథీయులకు15:10, ప్రకటన గ్రంథము 7:14, 22:14 **20** మత్తయి సువార్త 28:18-20, యోహాను సువార్త 3:5, అపొస్తలుల కార్యములు 2:38, 19:3-5 **21** ద్వితియోపదేశకాండము 4:29, 13:4, 26:16, యెహోషువ 1:8, 22:5, 2 తిమోతికి 2:15, 3:14-17, యాకోబు 1:22-25, ప్రకటన గ్రంథము 3:18

---

మీకు ఆసక్తిగలిగిన మిగతా అంశములపై రచనల కొరకుగాని మరియు ఇతర సమాచారం సమాచారము కొరకు గాని దయచేసి మమ్ములను సంప్రదించండి.

**Tony Alamo, World Pastor, Tony Alamo Christian Ministries Worldwide • P.O. Box 2948 • Hollywood, CA 90078 USA**

**ప్రార్థన మరియు ఇతర సమాచారం కోసం 24 గంటల ఫోన్ లైన్: (661) 252-5686 • Fax (661) 252-4362**

**www.alamoministries.com • info@alamoministries.com**

నిజముగా వారి పూర్ణ హృదయముతో, ఆత్మతో, మనసుతో, బలముతో ప్రభువుని సేవించదలచినవారికి అవసరమైన వాటన్నిటితో నివసించుటకు యు ఎస్ ప్రాంతములో టోనీ అలామో క్రిస్టియన్ మినిస్ట్రీస్ వరల్డ్ వైడ్ వారు స్థానము కల్పించుదురు.

**ప్రతిరోజు సాయంత్రం 8 గంటలకు మరియు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మరియు రాత్రి 8 గంటలకు లాస్ ఏంజలస్ ప్రాంతంలోని సంఘం వద్ద ఆరాధనలు జరుపబడును: 13136 Sierra Hwy., Santa Clarita, California 91390, (661) 251-9424**

**కాలిఫోర్నియాలోని హాలీవుడ్లో హాలీవుడ్ బొల్వార్డ్ అండ్ హైలాండ్ అవెన్యూ (Hollywood Boulevard and Highland Avenue, Hollywood, California) మూల వద్ద, ప్రతిరోజు సాయంత్రం 6:30 లకు, ఆదివారాలు మధ్యాహ్నం 1:30 గంటలకు మరియు సాయంత్రం 6:30 లకు, ఆరాధనలు జరుపు స్థలానికి వెళ్లడానికి రావడానికి ఉచిత రవాణా సౌకర్యం కలదు.**

**ప్రతి మంగళవారము న్యూయార్కు పట్టణములో రాత్రి 8 గంటలకు మరియు మిగతా ప్రాంతాలలో రాత్రి వేళలయందు ఆరాధనలు నిర్వహించబడును. మరింత సమాచారము కొరకు దయచేసి (908) 937-5723 నంబరుకు కాల్ చెయ్యండి. ప్రతి ఆరాధన తరువాత భోజనము ఏర్పాటు చేయబడును.**

**పాత నిబంధనలో క్రీస్తును 333 కంటే ఎక్కువసార్లు బయలు పరచిన ప్రవచనములు చూపించిన *The Messiah* (ది మెస్సయ్య) అనే అలామో పాస్టరుగారి పుస్తకము కోసం అడగండి.**

పాస్టరు అలామో గారి రచనల డిస్ట్రిబ్యూటర్ గా చేరుట ద్వారా ఆత్మలను పండించు పనిలో కూలివానిగా ఉండండి.

మా రచనలు మరియు ఆడియో వర్తమానములు తపాలా ఖర్చులతో సహా ఉచితం.

వీటిని ఎవరైనా మీకు డబ్బుకి అమ్మడానికి ప్రయత్నిస్తే దయచేసి, (661) 252-5686 నంబరుకు కాల్ చెయ్యండి.

**ఈ రచనలు నిజమైన రక్షణ ప్రణాళికను మోసుకొని వెళ్తున్నవి (అపొ. కార్య. 4:12). వీటిని పారవేయవద్దు, మరెవరికైనా అందించండి.**

**మీలో ఇతరదేశములలో నున్నవారిని, మీ స్వంత భాషలో తర్జుమా చెయ్యమని మిమ్ములను ప్రోత్సాహపరచుచున్నాము.**

**మీరు దీనిని తిరిగి ముద్రించినట్లయితే, దయచేసి ఈ కాపీరైటును మరియు రిజిస్ట్రేషన్ పొందుపర్చండి:**

© Copyright April 2015 All rights reserved World Pastor Tony Alamo ® Registered April 2015

TELUGU—VOLUME 21200—*SODOM AND GOMORRAH*